క్లుప్తంగా

ఎన్టీపీసీ ఈడీతో బీఎంఎస్ సమావేశం


సన్మానిస్తున్న బీఎంఎస్ నాయకులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌తో బీఎంఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘ ప్రతినిధులు శనివారం పరిపాలనా భవనంలో సమావేశమయ్యారు. గత నెలలో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఎంఎస్ విజయం సాధించిన క్రమంలో ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్‌కుమార్ సామంత బీఎంఎస్ ప్రతినిధులను సమావేశానికి ఆహ్వానించారు. గుర్తింపు సంఘం ఎన్నికల్లో విజయం సాధించడంపై అభినందనలు తెలిపారు. అనంతరం ప్రాజెక్టులోని ఉద్యోగులకు సంబంధించిన పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈడీకి శాలువా కప్పి సన్మానించారు. గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ సాగర్‌రాజు, చల్లా సత్యనారాయణరెడ్డి, బాలయ్య, ఏజీఎం బిజయ్‌కుమార్ సిగ్దర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మంథనిరూరల్: మండలంలోని వెంకటాపూర్‌లో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి స్పందన లభించింది. కరీంనగర్ ప్రతిమ ఆస్పత్రి సౌజన్యంతో నిర్వహించిన ఈ వైద్యశిబిరంలో వెంకటాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరయ్యారు. వైద్యులు పరీక్షలు చేసి మందులు అందజేశారు. వెంకటాపూర్‌లో ప్రతిమ ఆస్పత్రి వైద్యులతో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయించిన మంత్రి శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుకు మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు.

శ్మశాన వాటికలో చెట్లపొదల తొలగింపు



సాక్షి ఎఫెక్ట్..

కమాన్‌పూర్: మండలంలోని గుండారం రిజర్వాయర్ మత్తడి కింద ఉన్న శ్మశాన వాటికలో పెరిగిన చెట్లపొదలను శనివారం జేసీబీతో తొలగించారు. శ్మశాన వాటిక చుట్టూ చెట్లపొదలు పెరిగి అంత్యక్రియలు చేయడానికి గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై శనివారం సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఉన్నతాధికారులు పంచాయతీ కార్యదర్శిని ఆదేశించడంతో కార్యదర్శి ప్రసాద్ జేసీబీని తెప్పించి చెట్లపొదలు, చెత్త చెదారం తొలగించివేశారు. పూర్తిస్థాయిలో చెట్లు తొలగించి విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. సమస్యను గుర్తించి పరిష్కరించిన 'సాక్షి'కి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

స్కూల్‌బ్యాగులు పంపిణీ



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 21 డివిజన్ లక్ష్మీపురం మండల పరిషత్ పాఠశాలలో త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి పుట్టినరోజును పురస్కరించుకొని ఎన్టీపీసీ వికాస తరంగిణి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు స్కూల్‌బ్యాగులు పంపిణీ చేశారు. హెచ్‌ఎం జి.సూర్యనారాయణ, మల్లారెడ్డి, శ్రీదేవి, కీర్తి కుమార్, రవి, ప్రసాద్, అనిత, లక్ష్మీపురం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహో పారిజాతం పాల్గొన్నారు.

జాతీయ పురస్కార గ్రహీతకు సన్మానం



ఎలిగేడు: సుల్తానాబాద్ మండలం గట్టెపల్లికి చెందిన జాతీయ పురస్కార గ్రహీత సంపత్‌కుమార్‌ను శనివారం ఎలిగేడు మండలంలోని శివపల్లిలో ఎమ్మెల్యే విజయరమణారావు నివాసంలో సన్మానించారు. తెలంగాణ భాష మీద పరిశోధన చేసి గ్రంథాలను రచించి, కరాటే, యోగ విద్యలో గుర్తింపు పొందడంతోపాటు 68సార్లు రక్తదానం, సామాజిక సేవలు అందించడం అభినందనీయమన్నారు. సంపత్‌కుమార్‌ను గట్టెపల్లికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్నాయక్ దామోదర్‌రావు, మాజీ సర్పంచ్ కొలిపాక పెద్దన్న, మాజీ ఎంపీటీసీ శంకర్, కదంబాపూర్ మాజీ సర్పంచ్ కోడెం అజయ్, ఆవోపా జిల్లా కార్యదర్శి పల్ల సురేశ్, ధనాయక్ శ్రీనివాసరావు, నగునూరి వెంకటేశం అభినందించారు.

నిబంధనలు బేఖాతరు

- రోడ్డు విస్తరణ పనుల్లో నీళ్లు చల్లకుండానే రోలింగ్
- దుమ్ముతో ఇబ్బంది పడుతున్న వాహనదారులు


వాహనాల రాకపోకలతో లేస్తున్న దుమ్ము

రామగుండం: పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ నుంచి పోస్టాఫీసు మధ్య రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. అయితే సంబంధిత రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టరు నిబంధనలు పాటించకపోవడంతో కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారీ యంత్రాలతో పాత తారు రోడ్డును తొలగించి అదే స్థానంలో మొరం పోసి రోలింగ్ చేయిస్తున్నారు. ఈక్రమంలో భూగర్భంలో ఉన్న తాగునీటి పైపులైన్లు పగిలిపోగా పునరుద్ధరణ పనులు చేపట్టకుండానే పనులు చేస్తున్నారు. కాగా రోలింగ్ చేసే ముందు మొరంపై నీటిని చల్లి రోలింగ్ చేయించడంతో ఒత్తిడికి గుర్రై గుంతల్లో మట్టి చదును కావడంతో దుమ్ముతో ఇబ్బంది పడే అవకాశం ఉండదు. కాగా సంబంధిత కాంట్రాక్టరు నీటిని చల్లకుండానే రోలింగ్ చేస్తుండడంపై నిబంధనలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు రోడ్డు నిర్మాణ పనులపై క్షేత్ర పరిశీలన చేపడితే నాణ్యతతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై స్పష్టత వస్తుందని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

ర్యాలీలు, రాస్తారోకోలు

- ప్రశాంతంగా ముగిసిన బీసీ బంద్
- మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్న వివిధ పార్టీల నాయకులు


సుల్తానాబాద్: అంబేడ్కర్ చౌరస్తా వద్ద..


మంథని ప్రధాన చౌరస్తాలో..



యైటింక్లయిన్‌కాలనీ: ర్యాలీలో నాయకులు


కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డు వద్ద..


పాలకుర్తి: టోల్‌ప్లాజా వద్ద రాస్తారోకో..


ఓదెల: కొలనూర్‌లో బీఆర్ఎస్ రాస్తారోకో

సుల్తానాబాద్/మంథని/రామగుండం/సుల్తానాబాద్‌రూరల్/జ్యోతినగర్/యైటింక్లయిన్‌కాలనీ/రామగిరి/పాలకుర్తి/ధర్మారం/ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్/కమాన్‌పూర్/జూలపల్లి/ముత్తారం/ఓదెల: బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్ జిల్లాలో ప్రశాంతంగా జరిగింది. వ్యాపార, వాణిజ్య సంస్థలతో పాటు విద్యాసంస్థలు బంద్ పాటించాయి. ఆటో యూనియన్లు, బీసీ కుల సంఘాలు బంద్‌లో పాల్గొని తమ మద్దతు తెలిపారు. వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసివేశారు. ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితమయ్యాయి. బస్సులు నడవకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. పెట్రోల్ బంక్‌లు మూసివేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు బైక్ ర్యాలీతో మద్దతు తెలిపారు. కాగా ఎలాంటి గొడవలు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కుడి చేత్తో ఇచ్చి.. ఎడమ చేత్తో లాక్కున్న చందంగా


పూలే విగ్రహానికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గోదావరిఖని: బీసీలను కాంగ్రెస్ మరోసారి నయవంచనకు గురిచేసిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోమళ్ల మహేశ్ విమర్శించారు. నగరంలోని జ్యోతిరావుపూలే విగ్రహానికి శనివారం వినతిపత్రం అందజేశారు. కుడిచేత్తో ఇస్తూ, ఎడమచేత్తో లాక్కున్న చందంగా 42శాతం రిజర్వేషన్ల అమలు తీరు ఉందన్నారు. కాంగ్రెస్ తీరును ప్రజాక్షేత్రంలో ఎండగడుతామన్నారు. నాయకులు గాదె రాయమల్లు, సులువ లక్ష్మీనరసయ్య, కొండపర్తి సంజీవ్ కుమార్, మాదరబోయిన రాకేశ్, మచ్చ విశ్వాస్, ఐత పవన్, జనగామ శివరామకృష్ణ, బొడ్డుపల్లి రంజిత్‌కుమార్, చెన్నూరి రమేశ్, కన్నూరి భాస్కర్, కొమ్మల స్వామి, అడ్డగుంట రమేశ్, జునుకుడు తిరుపతి, బండి రంజిత్ పాల్గొన్నారు.

రిక్రియేషన్ క్లబ్ పాలకమండలికి సత్కారం


సత్కరిస్తున్న అర్చకులు, టీఎన్‌జీవో నాయకులు

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్‌కు జరిగిన ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన పాలకమండలి సభ్యులకు శనివారం టీఎన్‌జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రంగాచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. క్లబ్ ఉపాధ్యక్షుడు జనార్దన్‌రావు, ప్రధాన కార్యదర్శి కొట్టెసదానందం, సాంస్కృతిక కార్యదర్శి ఎడ్ల మహేందర్, కోశాధికారి కేశెట్టి వేణు, కార్యవర్గ సభ్యులను సత్కరించారు. టీఎన్‌జీవో సంఘం నాయకులు సత్యనారాయణ, శ్రీధర్, కొమురయ్య, సందీప్‌రెడ్డి, ప్రవీణ్, రాజప్రసాద్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• ఆమె నేత్రాలు సజీవం

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ గాంధీనగర్ ఎండి-2ఎ క్వార్టర్‌లో నివాసం ఉంటున్న కాకి సీతారత్నం(77) అనే వృద్ధురాలు అనారోగ్యంతో శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందింది. ఆమె నేత్రాలను దానం చేయడానికి కుటుంబ సభ్యులు ముందుకు రాగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్రాలను సేకరించి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ ఐబ్యాంక్‌కు తరలించారు. మృతురాలి కుటుంబ సభ్యులు భర్త సత్యనారాయణ, కుమారుడు రాంబాబు, కుమార్తె వెంకటలక్ష్మిని ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, సంస్థ సభ్యులు అభినందించారు.

• హరిపురంలో బైక్ చోరీ

ఓదెల: మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన అమ్ముల మల్లయ్య అనే రైతుకు చెందిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం చోరీకి పాల్పడ్డారు. బాధితుడి కథనం ప్రకారం మల్లయ్య వ్యవసాయ పనులకోసం బైక్‌మీద వెళ్లాడు. పొలం సమీపంలోని రోడ్డుపైన బైక్ పెట్టి పొలం పనులు చేసుకొని తిరిగి వచ్చేసరికి బైక్ కనిపించలేదు. బాధితుడు పొత్కపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

• చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ గౌతమినగర్ సాయిబాబా ఆలయం ప్రాంగణంలో నివాసముంటున్న వృద్ధురాలు ఇరుగురాళ్ల లక్ష్మమ్మ (60) గురువారం రోడ్డుపై పడిపోవడంతో స్థానికులు 108లో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలి కొడుకు ఇరుగురాళ్ల సంజీవ్‌రామ్ ఫిర్యాదుతో ఎన్టీపీసీ ఎస్సై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

• గుంజపడుగుకు చెందిన యువకుడు..

మంథనిరూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మంథని మండలం గుంజపడుగుకు చెందిన బరిబద్దుల శ్రీకాంత్ (30) శుక్రవారం రాత్రి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. గత ఆగస్టు 10న బైక్‌పై మంథని నుంచి గుంజపడుగు వస్తున్న క్రమంలో రోడ్డుపై ఉన్న ఆవును తప్పించబోయి డివైడర్‌ను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయాలు కాగా చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఆస్పత్రికి తరలించారు. రెండు నెలలుగా చికిత్స పొందుతున్న శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితి విషమించి మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు.

• రైలు నుంచి కిందపడ్డ ప్రయాణికుడు

ఓదెల: ఓదెల రైల్వేస్టేషన్ సమీపంలోని గేట్‌వద్ద యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలు నుంచి గుర్తు తెలియని ప్రయాణికుడు కిందపడ్డాడు. శనివారం మధ్యాహ్నం 2:30గంటలకు యశ్వంత్‌పూర్ నుంచి న్యూఢిల్లీకి వెళ్తున్న యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఓదెల రైల్వేస్టేషన్‌లో సిగ్నల్ ఇవ్వకపోవడంతో స్లో అయింది. ఇంతలోనే డోర్ వద్ద కూర్చున్న ప్రయాణికుడు అకస్మాత్తుగా జారిపడ్డాడు. గమనించిన గ్రామస్తులు పడిపోయిన ప్రయాణికుడిని కూర్చోబెట్టి మంచినీరును తాగించి రైలులో ఎక్కించారు. కిందపడిన ప్రయాణికుడి వివరాలు తెలియరాలేదు.

• కేడీసీసీ బ్యాంకులోనే అధికవడ్డీ చెల్లింపు

పెద్దపల్లిరూరల్: జిల్లాలోని కేడీసీసీ బ్యాంకుల్లో మహిళలు, వృద్ధులకు సౌభాగ్య పథకం కింద ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికంగా 8.5శాతం వడ్డీ చెల్లిస్తున్నట్లు బ్యాంకు మేనేజర్ నితిన్‌రావు అన్నారు. పెద్దపల్లిలో శనివారం సౌభాగ్య పథకం వర్తింపుపై అవగాహన కల్పించారు. జనరంజని డిపాజిట్ పథకం కింద 365 రోజులకు 7.60 శాతం వడ్డీ, సీనియర్ సిటిజన్లకు 8.10 వడ్డీ ఇస్తున్నామని పేర్కొన్నారు. సహకార సంఘం సీఈవో మదన్‌మోహన్ ఉన్నారు.

• విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

ఓదెల: విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పొత్కపల్లి ఎస్సై దికొండ రమేశ్ అన్నారు. ఓదెలలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ చెడు అలవాట్లకు లోను కావొద్దని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఎస్‌వో జ్యోతి పాల్గొన్నారు.

• దివ్యాంగుడికి వీల్‌చైర్ అందజేత

రామగుండం: అబాది రామగుండంకు చెందిన బింగి సదన్ అనే దివ్యాంగుడికి శనివారం శ్రీసీతారామ సేవాసమితి సభ్యురాలు ముల్కల వైష్ణవి తన బంధువు జ్ఞాపకార్థం వీల్‌చైర్‌ను భరోసా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి పల్లికొండ రాజేశ్ చేతుల మీదుగా అందజేశారు. ధర్మాజి సాయికిరణ్, బట్టారి ప్రణయ్, రమేశ్, నరేశ్, రవి, రాజేందర్, నిఖిల్ ఉన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ


నివాళి అర్పిస్తున్న మంత్రి లక్ష్మణ్‌కుమార్

ధర్మారం: మండలంలోని కటికెనపల్లికి చెందిన మాజీ సర్పంచ్ బొనగిరి పెద్దులు భార్య అనారోగ్యంతో మరణించింది. ఆ కుటుంబ సభ్యులను మంత్రి లక్ష్మణ్‌కుమార్ శనివారం పరామర్శించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ లావుడ్య రూప్లా నాయక్, వైస్ చైర్మన్ అరిగె లింగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహులు, రామడుగు గంగారెడ్డి, చేపూరి శేఖర్ ఉన్నారు.

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్‌దే విజయం

పాలకుర్తి: రాష్ట్రంలో సాగుతున్న ప్రజాపాలన ద్వారా అన్నివర్గాలకు మేలు జరుగుతోందని మంత్రి గడ్డం వివేక్ అన్నారు. చెన్నూర్ నియోజకవర్గం నుంచి శనివారం హైదరాబాద్ వెళ్తున్న మంత్రి వివేక్‌ను కన్నాల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి విలేకరులతో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులే తమ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తాయన్నారు. నాయకులు తొగరి తిరుపతి, గొట్టెపర్తి నరేశ్, అరికాల సతీశ్ పాల్గొన్నారు.

బీసీ బంద్‌కు న్యాయవాదుల మద్దతు



గోదావరిఖనిటౌన్: బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని బీసీ సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపు మేరకు శనివారం గోదావరిఖని బార్ అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. న్యాయవాదులు మున్సిఫ్ కోర్టు ఎదుట బీసీలకు మద్దతుగా సంఘీభావం తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీశ్, ప్రధాన కార్యదర్శి సిరిగ సంజయ్‌కుమార్, నాయకులు ఎండీ ఉమర్, పంగ శంకర్, రాగం శ్రీధర్, ఆరె మధు, గోసిక ప్రకాశ్, రవీందర్, రాజేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించాలి



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ మనోహర్

గోదావరిఖనిటౌన్: కేంద్ర ప్రభుత్వ అటవీ, పర్యావరణ మార్పులు, తెలంగాణ హరితహారం ఆధ్వర్యంలో శనివారం స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాల స్థాయి ఎకో బజార్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇనుగాల మనోహర్ ఎకో బజార్ స్వదేశీ దీపావళి కార్యక్రమం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతు ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించి జ్యూట్ బ్యాగులు వినియోగించాలని ఆయన కోరారు. తెలంగాణ హరిత దళం జిల్లా అంబాసిడర్ అంజన్‌కుమార్, ప్రోగ్రాం అధికారి వై.ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల సమ్మక్క–సారలమ్మ జాతర ప్రాంతంలో 2024లో డీఎంఎఫ్‌టీ నిధులు రూ.43.70లక్షలతో జనరల్ కమ్యూనిటీ హాల్ నిర్మించారు. కానీ నేటికీ నిరుపయోగంగా ఉంటోంది. నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ఉపయోగంలోకి రావడం లేదని గ్రామస్తులు చెప్తున్నారు. ఇప్పటికైనా పనులు పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సంక్షేమ పథకాలతో రాష్ట్రం దూసుకెళ్తోంది


గోదావరిఖని: శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్

గోదావరిఖని/కోల్‌సిటీ: అభివృద్ధి పనులతో నగరం కొత్త రూపు సంతరించుకుంటోందని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. నగరంలో వివిధ అభివృద్ధి పనులకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. స్థానిక జనగామలో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధులు రూ.197.5లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులను శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం ఇందిరానగర్లో నిర్వహించిన కార్యక్రమంలో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ నిధులు రూ.193.75 లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ, ఎస్ఈ గురువీర, ఈఈలు రామన్, శివానంద్, తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, ధాతు శ్రీనివాస్, ముస్తాఫా, బాల రాజ్‌కుమార్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అనంతరం బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ బొడ్డు చంద్రయ్య, మల్లపెల్లి రాజం,ఎ.మల్లేశ్, మురళితో పాటు పెద్దసంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించారు.

డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 23వ డివిజన్ మాతంగికాలనీలో రూ.185.75 లక్షల వ్యయంతో నిర్మించనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శనివారం రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. మాతంగికాలనీలో నూతనంగా నిర్మించనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ అరుణశ్రీ, కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, మేకల మల్లేశ్, బెంద్రం రాజిరెడ్డి, భద్రయ్య, మల్లేశ్ పాల్గొన్నారు.

చిన్నారుల్లో రక్తహీనతను అధిగమించాలి

రామగుండం: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు రక్తహీనతకు గురికాకుండా సంపూర్ణ పోషణ ఆహారం అందించాలని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ అన్నారు. శనివారం అంతర్గాంలోని రైతువేదికలో పోషణ్ అభియాన్–పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు చిన్నారులకు అన్నప్రాసన చేశారు. పలువురు గర్భిణులు, బాలింతలకు నూతన వస్త్రాలు అందించారు. తహసీల్దార్ రవీందర్, సీడీపీవో అలేఖ్య, కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల మహేశ్ ఉన్నారు.

గుర్తింపు యూనియన్‌తో స్ట్రక్చర్ కమిటీ సమావేశం

గోదావరిఖని: ఆర్జీ–2 యాజమాన్యం స్ట్రక్చర్ కమిటీ సమావేశం గుర్తింపు యూనియన్ ఏఐటీయూసీతో శనివారం జీఎం కార్యాలయంలో నిర్వహించింది. ఈ సందర్భంగా పలు సమస్యలను ప్రస్తావించారు. వీలైనంత త్వరగా గుర్తింపు యూనియన్ లేవనెత్తిన సమస్యలు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్ట్రక్చరల్ సమావేశంలో యాజమాన్యం తరఫున ఆర్జీ–2 జీఎం బండి వెంకటయ్య, ఎస్‌వోటూ జీఎం రాముడు, ఐఈడీ మురళీకృష్ణ, పర్సనల్ డీజీఎం అరవిందరావు, ఏరియా రక్షణాధికారి సంతోష్‌కుమార్, వకీల్‌పల్లి గ్రూప్ ఏజెంట్ నెహ్రూ, ఓసీపీ–3 ప్రాజెక్టు అధికారి ఉదయ్‌హరిజన్, వర్క్‌షాప్ డీజీఎం రాంరెడ్డి, యూనియన్ నాయకులు రవీందర్ పాల్గొన్నారు.

సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

రామగిరి: రామగుండం–3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం–3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు శనివారం సెక్యూరిటీ కార్యాలయంలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 164 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కోసం 69 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. కాగా 14 మంది ఉద్యోగులు హాజరై 11 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారని ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం బీవీ సత్యనారాయణ పేర్కొన్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు అందజేస్తామన్నారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, టి.మల్లిక, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీవైపీఎం వి.సునీల్‌ప్రసాద్, సివిల్ విభాగం అధికారి మనోజ్ కుమార్, ఎస్టేట్స్ విభాగం అధికారి మణిదీప్‌రెడ్డి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, దాసు శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీసీల రిజర్వేషన్లు తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలి



నిరసనలో పాల్గొన్న యాకయ్య

జ్యోతినగర్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం బీసీల రిజర్వేషన్లను 9వ షెడ్యూల్‌లో చేర్చాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం మేడిపల్లి రోడ్‌లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని శనివారం చేపట్టిన బంద్‌లో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను ఆమోదించి, రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్.బిక్షపతి, ఏరియా కమిటీ సభ్యులు గీట్ల లక్ష్మారెడ్డి, నర్సింగరావు, రవీందర్, శంకర్, లక్ష్మయ్య, సునీత, అశోక్, రాజు, పురుషోత్తం, రఘుపతి పాల్గొన్నారు.

ఎంఏవోగా బాధ్యతలు స్వీకరణ

పెద్దపల్లి: సుల్తానాబాద్ మండల వ్యవసాయ అధికారిగా ఈ.పైడితల్లి శనివారం బాధ్యతలు స్వీకరించారు. పైడితల్లి ఇంతకుముందు కరీంనగర్ మండలం దుర్శేడ్ ఏఈవోగా పనిచేయగా పదోన్నతిపై సుల్తానాబాద్ ఎంఏవోగా వచ్చారు.